# సూర్య 18వ వసంతంలోకి

www.suryaa.com

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

గురువారం 17, ఏప్రిల్ 2025 పేజీలు - 8


# పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్ ఎస్పీ తనిఖీ



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : పెనపహాడ్ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డును, స్టేషన్ పరిసరాలు, వివిధ రకాల నేరాల్లో స్వాధీనం చేసుకోబడిన వాహనాలు, ఫిర్యాదుల నమోదు ప్రాథమిక దర్యాప్తు మొదలగు అంశాలను పరిశీలించారు. సిబ్బంది సమస్యలు అడిగి తెలుసుకుని ఎలాంటి సమస్యలున్నా అధికారులకు తెలపాలని కోరారు. సిబ్బంది ప్రతిఒక్కరూ బాధ్యతగా పని చేయాలి, డయల్ 100 పిర్యాదులు, పోలీసు స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలపై త్వరగా స్పందించాలి అని ఆదేశించారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టంగా పని చేయాలి, గ్రామ పోలీసు అధికారి వ్యవస్థను ప్రణాళికతో అమలు చేయాలని అన్నారు. మిగతా 2లో

### నల్లగొండ గీతాంజలి అపార్ట్‌మెంట్‌లో మణికంఠ కలర్ ల్యాబ్ ఓనర్

# సురేశ్ హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్ట్

## - జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్

*నల్గొండ జిల్లా బ్యూరో*

ఈనెల 11వ తేదీన రాత్రి 10.30 గంటల సమయములో నల్లగొండలోని రామగిరిలోని గీతాంజలి అపార్ట్‌మెంట్‌లో ఉన్న మణికంఠ కలర్ ల్యాబ్‌లో జరిగిన ఓ దారుణమైన హత్య కేసును మా పోలీసులు అత్యంత చాకచక్యంతో చేదించినట్లు జిల్లా ఎస్పీ చరణ్ పవర్ తెలిపారు. బుధవారం ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఎస్పీ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ హత్యలో పాల్గొన్న నలుగురు నిందితులను అరెస్టు చేసి, వారి నుండి హత్యకు వాడిన వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ తెలిపారు. రిటైర్డ్ ఎక్సైజ్ సిఐ మాతరి వెంకటయ్య తన కూతురు సంసారం నాశనం కావడానికి కారణం తన అల్లుడి యొక్క అన్న అయిన గద్దపాటి సురేష్ అనే వ్యక్తి కారణము అని అభిప్రాయం ఏర్పరుచుకున్న మృతుని యొక్క తమ్ముని మామ, తమ్ముని భార్య గద్దపాటి ఉమా మహేశ్వరి మృతుడిని హత్య చేయించేందుకు గతములో నేవీలో పని చేసి రిటైర్డ్ అయిన స్కాట్ డిటెక్టివ్ ఏజెన్సీకి చెందిన చిక్కు కిరణ్ కుమార్ అనే వ్యక్తికి అతని తమ్ముడు ముషం జగదీష్‌లకు సుపారి ఇచ్చి హత్య చేయించినట్లు తెలిపారు. ఏ-1 మాతరి వెంకటయ్య, ఏ-2 చిక్కు కిరణ్ కుమార్, ఏ-3 ముషం జగదీష్, ఏ-4 గద్దపాటి ఉమామహేశ్వరి వారు హత్య చేసినట్టు తెలిపారు. 2017లో మాతరి వెంకటయ్య తన కుమార్తె అగు గద్దపాటి



ఉమామహేశ్వరిని నకిరేకల్ పట్టణానికి చెందిన గద్దపాటి నరేష్ అనే యువకుడితో 2017లో వివాహం చేశాడు. కొన్నాళ్లవరకు సంసారం సజావుగా సాగినప్పటికీ, నరేష్ మరొక స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకొని తన భార్యను దూరంగా ఉంచడంతో ఆమెను శారీరకంగా మానసికంగా హింసకు గురి చేయడము వలన భార్యాభర్తల మధ్య వివాదాలు మొదలయ్యి కేసులు కోర్ట్ లలో నడుస్తున్నాయని ఈ విషయానికి కారణం గద్దపాటి నరేష్ యొక్క అన్న గద్దపాటి సురేష్ కారణం అని, అతను మరొక స్త్రీతో చాలా కాలము నుండి సాన్నిహిత్యంగా ఉంటూ తన భార్యకు ధూరంగా వుండేవాడు. అతడు తన తమ్ముడు నరేశ్ కూడ అక్రమ సంబంధము కొనసాగించుటకు ప్రోత్సహిస్తున్నాడని, అతడిని ఏ విధంగానైనా తుద ముట్టించినట్లయితే తన అల్లునికి బుద్ది వచ్చి తన కూతురుతో మంచిగా ఉంటాడన్న దురాలోచనతో పథకము ప్రకారము హైదరాబాదులోని కొత్తపేటకు చెందిన "స్కాట్ డిటెక్టివ్ ఏజెన్సీ"కి చెందిన చిక్కు కిరణ్ కుమార్‌ను సంప్రదించి అతని ద్వార నిఘా పెట్టించాడు. దర్యాప్తులో నరేష్ మరో మహిళతో సహజీవనం చేస్తూ ఒక పాపను కన్నాడని సమాచారం రాగా, ఈ తతంగానికి సురేషే ప్రోత్సాహకుడేనని నమ్మిన వెంకటయ్య అతని కూతురు ఉమా మహేశ్వరి ఇద్దరు బలంగా నిర్ణయించుకుని అతన్ని హత్య చేయించాలని నిర్ణయించారు. ఇట్టి విషయములో ఇరువురూ కిరణ్ కుమార్‌కు చెప్పగా అంధుకు తాను నేను గతములో నేవీలో కమ్మునికేషన్ వింగ్‌లో పని చేసినానని, ఆధారాలు ధోరక్కుండా హత్య ఏ విధంగా చేయాలో తనకు బాగా తెలుసునని తాను 15 లక్షలు మిగతా 2లో

# భూదాన్‌పోచంపల్లిని సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీ కంటెస్టెంట్స్

### రాష్ట్ర టూరిజం శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్

### పర్యటన పనులను ఆమెతో కలిసి పర్యవేక్షించిన కలెక్టర్ హనుమంతరావు

### మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ పర్యటన కోసం ముస్తాబవుతున్న టూరిజం పార్క్





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : చేనేత వస్త్రాల తయారీపై అవగాహన కార్యక్రమాలకు హాజరుకానున్న మిస్ వరల్డ్ పోటీ కంటెస్టెంట్స్ పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయనున్నట్లు రాష్ట్ర టూరిజం శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్ అన్నారు. బుధవారం భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని రూరల్ టూరిజం పార్క్‌ను రాష్ట్ర టూరిజం శాఖ సెక్రటరీ స్మితా సబర్వాల్ జిల్లా కలెక్టర్ హనుమంతరావుతో కలిసి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగంగా టూరిజం పార్కులో జరుగుతున్న పనులను ఆయా శాఖలకు చెందిన ప్రతినిధులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పర్యాటక కేంద్రంలోనీ చేనేతలను పలకరించి అక్కడ ఉన్నటువంటి మగ్గాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చే నెల రాష్ట్రంలో జరగనున్న విశ్వసుందరి పోటీలలో 140 దేశాల నుండి కంటెస్టెంట్స్ పాల్గొననున్నట్లు వారు తెలిపారు. వారి పర్యటనలో భాగంగా భూదాన్‌పోచంపల్లిని సందర్శించనున్నారని, దాదాపు 30 నుంచి 40 దేశాలకు చెందిన ప్రతినిధులు మరియు కంటెస్టెంట్స్ రూరల్ టూరిజం పార్క్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. ఇక్కడ ప్రపంచ ప్రఖ్యాత గాంచిన చేనేత కలను వారు ప్రత్యేకంగా వీక్షించే విధంగా చేనేత కళనీ ప్రోత్సహించే కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. అదేవిధంగా మరికొన్ని సాంస్కృతిక కార్యక్రమాలు కూడా జరుగుతాయని తెలిపారు. తెలంగాణలో పోచంపల్లి అనేది చేనేత, మగ్గంలో చాలా పేరు గాంచినది. మిగతా 2లో

# కేంద్ర పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

## - ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి



భువనగిరి, మేజర్‌న్యూస్ : అధికారులు, ప్రజాప్రతినిధులు కలసి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన దిశ సమావేశానికి ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం పార్లమెంట్ సభ్యులు వివిధ శాఖల అభివృద్ధి పనుల సంబంధించిన పలు అంశాలపై అధికారులతో క్షుణ్ణంగా చర్చించి సమీక్షించారు. భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు మరింతగా కృషి చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్న నిధులను సక్రమంగా వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ దిశ ప్రాముఖ్యతను గుర్తించి సమావేశంలో ప్రతిపాదించిన, చర్చించిన, పరిష్కార విషయాలను ప్రతి మూడు మాసాలకు సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జాతీయ రహదారుల రంగంలో పనులు వేగవంతం అయ్యేలా తగిన చర్యలు చేపట్టాలని, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ మిగతా 2లో

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః మండల పరిధిలోని ఎనగంటితండా గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగ్గోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఆకుల ఇంద్రసేనారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు నాణ్యమైన ధాన్యాన్ని ఐకెపి కేంద్రానికి తీసుకవచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కార్యక్రమంలో ఏవో ముత్యాల నాగరాజు, ఏఎంసి డైరక్టర్లు శ్రీకాంత్, వెంకట్, సంజీవరెడ్డి, శంకర్‌నాయక్, వెంకటరెడ్డి, పాశం సంజయ్‌బాబు, కాసర్ల శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్, ఉప సర్పంచ్ శ్రీనివాస్‌నాయక్, లచ్చునాయక్, గ్రామశాఖ అధ్యక్షులు నీలునాయక్, భాస్కర్‌నాయక్,మహేష్,రాజేష్ పాల్గొన్నారు.

**సంస్థాన్‌నారాయణపురం ః** మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు



చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఉమ్మడి నల్గోండ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి స్థానిక పిఎసిఎస్ చైర్మన్ జక్కడి జంగారెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నారాయణపురం మండలం పిఎసిఎస్ జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. త్వరలో మండల కేంద్రంలో డిసిసిబీ బ్యాంక్ బ్రాంక్ ప్రారంభోత్సవంతోపాటు పిఎసిఎస్ భవనం పునర్నిర్మాణం ఉంటుందన్నారు. సకాలంలో రైతులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు ఇస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతులకు గిట్టుబాటు ధర, ఏకకాలంలో రుణమాఫీ, రైతులకు సన్న వడ్లకు బోనస్ ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ రిజిస్టర్ సురేష్ నాయక్, మండల తహాశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు బోడ్డుపల్లి గాలయ్య, ముత్యాల అంజయ్య, బానోత్ కిషన్ నాయక్, పారిజాత శంకర్, మాజీ సర్పంచ్ దోనూరు జయపాల్ రెడ్డి, ముద్దంగుల నర్సింహ్మా, మునగాల రమణారెడ్డి, బిక్షపతి నాయక్, మండల పార్టీ అధ్యక్షులు శ్రీను నాయక్, ఏపూరి సతీష్, ఉప్పల లింగస్వామి, అక్బర్ అలీ, గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రెడ్యా నాయక్, సిలివేరు శంకర్, తదితరులు పాల్గోన్నారు.

**మునుగోడు :** తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయద్దని



చండూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ ధాన్యం కొనుగోలు సిబ్బందికి సూచించారు. బుదవారం మండలంలోని ఐకెపి ఆధ్వర్యంలో బీరేల్లీగూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో అమ్ముకొని మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం సూచించిన విధంగా ఎలాంటి తాళ్లు, మట్టి పేల్లలు లేకుండా రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి ఏస్.పద్మజ, ఐకెపి ఏపియం డి.మైసేశ్వరరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమణపల్లి సైదులు,సిసి శ్రీనివాస్, పులిపల్పుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నర్సింహ, గ్రామ సంఘం అధ్యక్షురాలు ఊర్మిళ, కమిటీ సభ్యులు రైతులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మండలం మల్లపురం గ్రామంలో బుధవారం



ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఐకెపి సెంటర్ ను ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య రెడ్డి ధాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించారు. చైతన్య రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయం చేసిన ఏ రైతు కూడా ఇబ్బంది పడకుండా ఉండాలని రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని త్వరితగతిన కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు అమ్మిన సకాలంలోనే వారి ఖాతాలోకి, డబ్బులు జమ చేసే విధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో దివంగత మాజీ ముఖ్య మంత్రి రాజశేఖర్ రెడ్డి ఈ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలనే అమ్మకం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మల్లాపురం మాజీ ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్య, మల్లాపురం మాజీ సర్పంచ్ మంగ సత్యనారాయణ, పిఏసిఎస్ చైర్మన్ ఇమ్మిడి రాంరెడ్డి, శిఖ అరవింద్ రైతులు పాల్గొన్నారు.

# అరూరులో అంగన్‌వాడి1లో పోషణ పక్వాడ్ కార్యక్రమం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెల్వర్తి సెక్టార్ పరిధిలోని అరూరు అంగన్ వాడి 1 కేంద్రంలో బుధవారం పోషణ పక్వాడ్ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి హెల్త్ ఆఫీసర్ పాల్గొని గర్భిణీలు బాలింతలు పిల్లల తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వెయ్యి రోజులు ప్రాముఖ్యత, 0-6 నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని ఏ ఇతర పదార్థాలు ఇవ్వకూడదని గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు తక్కువ ఖర్చుతో పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బాలమణి, హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎం శోభారాణి, సంధ్యారాణి, అంగన్‌వాడి టీచర్ వి.సౌజన్య, చైతన్య, రమాదేవి అంగన్‌వాడి టీచర్లు ఆశాలు గర్భవతులు బాలింతలు పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్‌పహాడ్ పోలీస్ స్టేషన్ ఎస్పి తనిఖీ

(మొదటిపేజీ తరువాయి)

గ్రామ పోలీసు అధికారులు గ్రామాల్లో ఎలాంటి సమస్యలు వచ్చినా ముందుగా సమాచారం వచ్చేలా సమాచార వనరులు వృద్ధి చేసుకోవాలి అన్నారు. ప్రతిరోజు గ్రామాలను సందర్శిస్తూ ప్రజలకు సన్నితంగా ఉంటూ పోలీస్ సేవలను అందించాలని ఆదేశించారు. మండల పరిధిలో ఇసుక అక్రమ రవాణాను పటిష్టంగా నిరోధించాలని ఇసుక అక్రమ రవాణా చేస్తే చట్టపరమైన కేసులు నమోదు చేసి రవాణా చేసే వారిని బైండోవర్ చేయడం, వాహనాలు సీజ్ చేయడం లాంటి చర్యలు తీసుకోవాలని తెలిపారు. గంజాయి రవాణా చేసిన కేసుల్లో ఉన్న నిందితులపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచి వారి కదలికలను నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తేవాలని సామాజిక అంశాల గురించి వివరించాలని, నేరాలకు పాల్పడితే చట్ట పరిధిలో శిక్షలు అనుభవించాల్సి వస్తుందని తెలియజేయాలి అన్నారు. సమస్యలు సృష్టించే వారిని గుర్తించి వారిలో మార్పు వచ్చేలా చూడాలన్నారు. దొంగతనాలు లాంటివి జరగకుండా ప్రజల్లో భద్రత పరమైన చైతన్యం తేవాలి అన్నారు. కొత్త వ్యక్తులు, అనుమానస్పద వ్యక్తులు గ్రామాల్లోకి వస్తే ఆశ్రయం ఇవ్వవద్దు, పోలీసు వారికి సమాచారం అందించాలని ప్రజలను కోరారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామాల్లో ప్రజలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, పెన్‌పహాడ్ ఎస్సై కస్తాల గోపికృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

# సురేశ్ హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్ట్

(మొదటిపేజీ తరువాయి)

రూపాయలు ఇస్తే హత్య చేస్తానని ఒప్పంధము కుదుర్చుకున్నాడు. అంధులో భాగంగా (2) లక్షల రూపాయలు అడ్వాన్స్ ముట్ట చెప్పినారు. తన పథకములో బాగంగా చిక్కు కిరణ్ కుమార్ ఒక నెల క్రితం తన బంధువు అయిన ముషం జగదీష్‌ను చేరదీసి అతనికి 3 లక్షలు పారితోషికంగా ఇస్తానని ఆశ చూపించి హత్యలో భాగస్వామిగా చేసుకు న్నట్లు తెలిపారు. నెల రోజుల నుండి నల్లగొండలో తిరుగుచూ గద్దపాటి సురేశ్ కదలికలపై హత్య గురించి రెక్కీనిర్వహించినట్లు పేర్కొన్నారు. తేది 11.04.2025 సాయంత్రం కిరణ్ కుమార్ హైదరాబాద్‌లో హత్యకు కావలసినవి వారు ఇద్దరూ రాత్రి 10:20 గంటలకు నల్లగొండ రామగిరి సెంటర్‌లో గల మణికంఠ లేజర్ కలర్ ల్యాబ్ వద్దకు చేరుకొని ముందుగా వేసుకున్న పథకములో బాగంగా మృతుడు గద్దపాటి సురేశ్ షాపు వెనుక అప్పటికే పెట్టి ఉంచిన ద్విచక్ర వాహనము తీసుకుని మృతుని షాపు వద్దకు వచ్చి తమకు ఫోటోలు ప్రింట్ కావాలని అడుగగా అతడు రాత్రి అయినధి రేపు ఉదయము రమ్మని అనగా అర్జెంట్‌గా కావాలని మాటల్లో పెట్టి మృతుడు పనిలో నిమగ్నము అయ్యి ఉండగా అదే అదునుగా బావించి అతనిపై కత్తులతో దాడి చేసి గొంతు కోసి, వీపు బాగములో కడుపులో విచక్షణా రహితంగా పొడిచి ధారుణంగా హత్య చేసినట్లు ఎస్పీ తెలిపారు. హత్య అనంతరం వారు బైక్ పై చెరువుగట్టుకు వెళ్ళి రక్తం అంటిన బట్టలు, కత్తులు కారులో పెట్టుకొని ముసి వాగు సమీపములో చెట్ల పొదలలో విసిరి వేసి హైదరాబాదు పారిపోయినారని వివరించారు. నేరస్తులు నలుగురు నిందితులను అరెస్టు చేసి కోర్ట్‌లో హాజరు పరు స్తున్నట్లు ఎస్పీ వెల్లడించారు. నిందితుల నుండిమారుతి జెన్ కారు, రెండు ద్విచక్ర వాహనములు మూడు సెల్ ఫోన్‌లు స్వాధీనం చేసుకున్నట్లు విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి కె.శివరాం రెడ్డి, నల్లగొండ 2 టౌన్ సిఐ ఎస్.రాఘవరావు, శాలి గౌరారం సిఐ కె.కొండల్ రెడ్డి, నల్లగొండ 1 టౌన్ సిఐ ఏ.రాజశేఖర్ రెడ్డి, ఎస్ఐలు వై.సైదులు, డి.సైదాబాబు, పి.విష్ణుమూర్తి, బి.సాయిప్రశాంత్, సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి త్వరితగతిన ఛేదించినారు. జిల్లా ఎస్పీ అబినందించినారు.

# భూదాన్‌పోచంపల్లిని సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీ కంటెస్టెంట్స్

(మొదటిపేజీ తరువాయి)

మే 15వ తేదీన జరగబోయే మిస్ వరల్డ్ అవగాహన కార్యక్రమం ద్వారా ఇంటర్నేషనల్ ఆడియన్స్, ఇండియన్ ఆడియన్స్‌కు చెప్పే విధంగా ప్రమోట్ చేస్తారని అన్నారు. మిస్ వరల్డ్ పర్యటనలో బాగంగా పార్కు యొక్క రూపు రేఖలు మార్చేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణలోని ముఖ్యమైన, ప్రదేశాల్లో వీరు పర్యటిస్తారని తెలిపారు. పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టూరిజం ఏడి విజయ్, చీఫ్ ఇంజనీర్ శ్రీనివాస్, డిప్యూటీ ఏఈ హనుమంత్ రెడ్డి, ఏఈ అజయ్, ఎలక్ట్రికల్ ఏఈ రాంప్రసాద్, ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఇంచార్జ్ తహసిల్దార్ నాగేశ్వరరావు, ఎమ్మార్వై వెంకట్ రెడ్డి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలి

(మొదటిపేజీ తరువాయి)

పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న పథకాలు, వాటి ఇంప్లిమెంటేషన్, వాటిలో జరుగుతున్న కార్యక్రమాల మీద అవగాహన తీసుకోవడం జరిగింది. ఈ దిశ కార్యక్రమం కేంద్ర ప్రభుత్వం నుండి వస్తున్న నిధులు సంబంధిత శాఖలు ఎలా ఖర్చు చేస్తున్నారు. అవి ప్రజలకు గ్రౌండింగ్ అయితున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. స్థానిక శాసనసభ్యులకు రాష్ట్ర ప్రభుత్వ పథకాలు మాత్రమే ఎక్కువగా అవగాహన ఉంటుంది కాబట్టి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఏదైనా సమస్య వచ్చినప్పుడు ఆ విషయాలను పార్లమెంట్లో సెంట్రల్ మినిస్టర్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తానని తెలిపారు. కింద ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులతో ఏం చేస్తే బాగుంటది ఏ పథకానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంది అని తెలుసుకొని ఆ పథకానికి ఎక్కువ నిధులు కేంద్రం నుండి తేవడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. కేంద్ర పథకాల గురించి ప్రజలకు అవగాహన కలిగించేలా సంబంధిత అధికారులు లబ్ధిదారులకు అర్ధమయ్యే విధంగా అవగాహన కల్పించాలని ఎంపీ కోరారు.ఈ సమావేశంలో జెడ్పి సీఈవో శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, సంబంధిత శాఖ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధుడి మృతి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధుడు మృతి చెందిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. మండలంలోని బొర్రాయపాలెం గ్రామానికి చెందిన మొండి కత్తి కృష్ణయ్య (70) గల వృద్ధుడు నిరసంగా ఉండటంతో అతని భార్య ఉదయం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకరావడం జరిగింది. చికిత్స చేస్తున్న సమయంలో అతను మృతి చెందాడు.కృష్ణయ్య, ఆస్పత్రి సిబ్బంది వేసిన ఇంజక్షన్ వలనే అతను చనిపోయాడని ఆరోపించారు. దీనిపై మిర్యాలగూడ ఆసుపత్రి సూపరిండెంట్ సమదర్‌ని వివరణ అడగగా కృష్ణయ్య ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చిన వెంటనే అత్యవసర చికిత్స చేస్తున్న సమయంలో ఉన్నట్టు ఉండి చెమటలు వచ్చి సడన్‌గా హార్ట్‌స్టోక్ వచ్చి చనిపోయాడని ఆయన తె లిపారు. కానీ బంధువులు మాత్రం వారు ఆస్పత్రి వారు వేసిన ఇంజక్షన్ వలనే చనిపోయాడని దీనిపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిని సంబంధిత డాక్టర్, సిబ్బందిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆరోపిస్తున్నారు.

# అన్ని వర్గాలకు న్యాయం టిడిపితోనే సాధ్యం

## – టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి బడుగు లక్ష్మయ్య

## – టిడిపి సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ



మునుగోడు, మేజర్‌న్యూస్ : అన్ని వర్గాలకు న్యాయం టిడిపితోనే సాధ్యం అవుతుందని టిడిపి మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జి బడుగు లక్ష్మయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ కార్యక్రమం ఏర్పాటు చేయగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై 350 కార్డులను టిడిపి నాయకులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలో కొత్తగా చేరిన సభ్యులు లేదా పునఃనమోదు చేసుకున్న వారికి అధికారిక సభ్యత్వ కార్డులను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సభ్యత్వం నమోదు చేసుకున్న టిడిపి కార్యకర్తలకు ప్రమాద వశాత్తు ఏమైనా జరిగిన ప్రమాద భీమా సదుపాయం ఉన్నదని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో టిడిపి పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు. టిడిపి పార్టీకి సభ్యత్వం పొందాలనుకునే వారు తమ వ్యక్తిగత వివరాలు ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చని కోరారు. కార్డు పై సభ్యుని పేరు, ఫోటో, సభ్యత్వ నంబర్ వంటి సమాచారంతో వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మునుగోడు పట్టణ అధ్యక్షుడు పందుల రాములు సీనియర్ నాయకులు బండారు రఘు, పందుల చిన్న నర్సింహ, అలెగ్జాండర్, ఇటుకలపాటీ ఆరోగ్యయ, సత్తయ్య, గురునాథం పాల్గొన్నారు.

# రక్తహీనతకు గురి కాకుండా ఐరన్ ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి

## ఐసిడిఎస్ సూపర్వైజర్ మీర్యాల నాగమణి

మునుగోడు, మేజర్‌న్యూస్ : రక్తహీనతకు గురి కాకుండా ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ మీర్యాల నాగమణి గర్భిణీలకు, బాలింతలకు సూచించారు. పోషణ పక్షంలో భాగంగా బుధవారం కొరటికల్



గ్రామపంచాయతీ నందు పోషణ పాక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న రాగి జావా, పల్లిపట్టి, నువ్వుల లడ్డు తీసుకోవాలన్నారు. చిరుధాన్యాలతో పాటు లడ్డు బెల్లంతో తయారు చేసిన పరమాన్నం,మునగాకు, కారంపొడి, కరివేపాకు కారం పొడి మొదలగు ఆహార పదార్థాలు ఎలా తయారు చేసుకుని గర్భిణీలకు, బాలింతలకు పిల్లలకు పెట్టాలని అత్తలకు, తల్లులకు, గర్భిణీ, బాలింతలకు వివరించారు. పిల్లల బరువులు పెరుగుదల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టరు అయేషా ఫాతిమా, సిహెచ్.పద్మ, ప్రైమరీ స్కూల్ ఉపాధ్యాయుడు కాశీరాం, ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు సుజాత, అండాలు, యాదమ్మ తల్లులు పిల్లలు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం క్వింటాలు బియ్యం చేసి

# మానవత్వం చాటుకున్న వెదిరే బ్రదర్స్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జీడిమెట్ల లింగయ్య గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.విషయం తెలుసుకున్న వేదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ వేదిరే మేఘా రెడ్డి వెంటనే స్పందించి తమ సోదరుడు ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజేందర్ రెడ్డి ద్వారా ఆ కుటుంబానికి దహన సంస్కారాలు నిమిత్తం రూ.10,000/- రూపాయలను అందజేశారు. అదేవిధంగా బుదవారం దశ దిన కర్మ సందర్భంగా ఒక క్వింటాలు బియ్యాన్ని అందజేసి మానవత్వం చాటుకున్నారు. కొంపల్లి గ్రామంలో ఏ పేదవాడికి ఆపదొచ్చిన సహాయ సహకారాలు అందిస్తున్న మంచి మనుషులు వెదిరే బ్రదర్స్‌ని గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణను సన్మానించిన వేదిరే విజయేందర్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని బీరెల్లి గూడెం గ్రామానికి చెందిన కోమటిరెడ్డి బ్రదర్స్ ముఖ్య అనుచరుడు దోటి నారాయణ చండూరు వ్యవసాయ కమిటీ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎన్నికై ఇటీవల పదవి ప్రమాణ స్వీకారం చేశారు. బుధవారం కొంపెల్లి రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వేదిరే విజయేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా పార్టీ పట్ల విధేయత, కష్టించి పనిచేసే తత్వం గల నికార్సైన కాంగ్రెస్ వాదికి కాంగ్రెస్ పార్టీ గుర్తించి పదవి కట్టబెట్టిందని హర్షం వ్యక్తం చేశారు.

# హెూమం నిర్వహిస్తున్న అర్చకులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో బుధవారం ఆర్జిత సేవలు పునః ప్రారంభం ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమైనాయి. ఉదయం నారసింహ హెూమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు, దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్ర నామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.

# దాసోజు శ్రావణ్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఊరిపక్క నగేష్



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భారత రాష్ట్ర సమితి అధికార ప్రతినిధి దాసోజు శ్రావణ్ ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా ఎస్సీ సెల్ జిల్లా నాయకులు, చిన్మయి హాస్పిటల్స్ అధినేత ఊరిపక్క నగేష్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవం అనంతరం దాసోజు శ్రావణ్‌ను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్చం అందించారు.

# వద్రె వెంకటేశ్వర్లును కలిసిన టీపీసీసీ నేతలు



మోత్కూరు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యునిగా డాక్టర్ వద్రె వెంకటేశ్వర్లు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నియమితులైన సందర్భంగా బుధవారం టీపీసీసీ రాష్ట్ర నాయకులు చెడే మహేందర్, యువజన కాంగ్రెస్ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు చెడే అంబేద్కర్ ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసారు. వద్రె వెంకటేశ్వర్లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వద్రె వెంకటేశ్వర్లు వంటి అర్హులైన వ్యక్తికి రాష్ట్రస్థాయి పదవి రావడం గర్వకారణమని, ఆయన నియామకం రాష్ట్ర ప్రభుత్వానికి ఆయనపై ఉన్న నమ్మకాన్ని ప్రతిబింబిస్తోందని వ్యాఖ్యానించారు. ఇటువంటి బాధ్యతాయుతమైన పదవిని ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్ రెడ్డి, నవీన్, నరేష్ పాల్గొన్నారు. వెంకటేశ్వర్లను కలిసిన ఓయూ జేఏసీ నేత తెలంగాణ రాష్ట్ర పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యునిగా వద్రె వెంకటేశ్వర్లు నియమితులైన సందర్భంగా ఓయూ జేఏసీ నేత తీగల శ్యామ్ ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ గ్రంథాలయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోమటి మత్స్యగిరితో పాటు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

సూర్య



ముంపుకు గురయ్యే గ్రామాల్లో

పునరావాస కేంద్రాలను చేయాలని

# కలెక్టర్ అధికారులకు ఆదేశాలు



చండూర్, మేజర్‌న్యూస్ : శివన్న గూడెం రిజర్వాయర్ కింద ముంపునకు గురయ్యే గ్రామాల స్థానంలో ఏర్పాటు చేయనున్న పునరావాస కేంద్రాలకు 2 రోజుల్లో స్థలాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. అనంతరం బుధవారం ఆమె చండూరు ఆర్డీవో కార్యాలయంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, దేవరకొండ ఆర్‌డిఓ రమణారెడ్డి, ఇతర అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. నిర్వహించి ప్రాజెక్టుల నిర్మాణంలో భాగంగా శివన్నగూడెం రిజర్వాయర్ కింద భూసేకరణ, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా శివన్నగూడెం రిజర్వాయర్‌లో ముంపునకు గురవుతున్న చర్లగూడెం, వెంకేపల్లి, వెంకేపల్లి తండాలు ముంపునకు గురవుతుండగా, వీటి స్థానంలో పునరావస కేంద్రాల నిర్మాణానికి సుమారు 80 ఎకరాల స్థలం అవసరం ఉన్నట్లుగా గుర్తించినట్లు రెవెన్యూ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ 2 రోజుల్లో స్థలాన్ని గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు. అలాగే తాగునీరు, ఇందిరమ్మ ఇండ్లు, తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చండూర్ ఆర్డీవో కార్యాలయానికి ఇన్వర్టర్‌ను మంజూరు చేశారు.

# గావ్ చలో - ఘర్ చలో



భూదాన్‌పోచంపల్లి, మేజర్ న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని దంతూరు గ్రామంలో బుధవారము బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గావ్ చలో - ఘర్ చలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, గావ్ చలో - ఘర్ చలో మండల కన్వీనర్ నోముల గణేష్, జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు చొక్కారెడ్డి, పల్లెకాడి బసవయ్య, మండల బీజేవైఎం ఉపాధ్యక్షులు కొత్త నవీన్, మండల నాయకుడు మేకల రవీందర్ రెడ్డి, దంతూరు గ్రామ శాఖ అధ్యక్షులు మాకోల్ లింగస్వామి, ప్రధాన కార్యదర్శి గంగదారి శంకర్, ఉపాధ్యక్షులు బోదాసు మల్లేష్, బోదాసు సత్యనారాయణ మరియు యువ నాయకులు గంగదారి నవీన్, గంగదారి సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ పోలీస్ కంప్లైంట్ అథారిటీ సభ్యులను

## మర్యాదపూర్వకంగా కలిసిన

## రాజా రమేష్ యాదవ్

హాలియా, మేజర్‌న్యూస్ : స్టేట్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు వర్రె వెంకటేశ్వర్లును మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్ హైదరాబాదులోనీ ఆయన నివాసంలో కలవడం జరిగినది. స్టేట్ పోలీస్ కంప్లైంట్స్ అథారిటీ సభ్యులు వర్రె వెంకటేశ్వర్లుకు ఈ పదవి రావడం ఎంతో సంతోషం, ఇలాంటి పదవులు మరెన్నో పొందాలని దేవుని వేడుకొనుచున్నాము. డిపార్ట్‌మెంట్‌లో ఎవరికి ఎక్కడ అన్యాయం జరిగినా నా దృష్టికి వస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోనీ మీకు న్యాయం జరుగుతుంది అని తెలియపరుచటం జరిగినది.

# ఏఐటియుసి మహాసభలను జయప్రదం చేయండి

## పల్లా దేవేందర్ రెడ్డి పిలుపు




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ బిల్డింగ్, కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) తెలంగాణ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ నెల 21, 22 తేదీలలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటియుసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లా దేవేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం ఏఐటియుసి జిల్లా కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సమగ్ర సంక్షేమ చట్టాన్ని తీసుకురావాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎన్నో పోరాటాలు నిర్వహించి 1996లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని తీసుకురావడం కోసం కృషి చేయటం జరిగింది. ఈ చట్టాన్ని అమలు చేయించడం కోసం ఎన్నో పోరాటాలు చేస్తూనే ఉన్నాం. నిజమైన కార్మికులు సంక్షేమ బోర్డులో పేర్లు నమోదు చేసుకునే విధంగా లేబర్ అధికారులు చర్యలు తీసుకోకపోవడం వల్ల బోగస్ కార్మికులకు కూడా లేబర్ కార్డు తీసుకొని లబ్ధి పొందుతున్నారు. ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టిన తర్వాత పనిచేసే కార్మికులకు తంబూ పడక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున తంబూ విధానం రద్దు చేసేందుకు పోరాటం నిర్వహించాలి. బోగస్ కార్డులు మొత్తం ఏరి వేయాలి. సంక్షేమ బోర్డులో కోట్ల రూపాయల డబ్బులు ఉన్నప్పటికీ దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరు చేయడంలో తీవ్ర నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారు. కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేసి కార్మికులకు మెరుగైన సేవలు అందించాల్సిన అవసరం ఉంది. ప్రస్తుతం కాన్పులకు, పెళ్లిళ్లకు, సహజ మరణానికి, ప్రమాదం మరణానికి ఇస్తున్న డబ్బులు పెరిగిన ధరల దృష్ట ఏమాత్రం సరిపోవటం లేదని వాటిని రెట్టింపు చేయాలని ఏఐటియుసి డిమాండ్ చేస్తుంది. 50 సంవత్సరాలు దాటిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు 5000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని, కార్మికుల అడ్డాల వద్ద షెల్టర్ నిర్మించి మంచినీరు, బాత్రూం సౌకర్యం కల్పించాలని ఏఐటీయూసీ డిమాండ్ చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త లేబర్ చట్టాల వల్ల కార్మికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సంక్షేమ బోర్డుని ఎత్తివేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. హక్కుల సాధన కోసం కార్మికులు పోరాటాల్లో పాల్గొనాలి. ఈ రంగంలో పనిచేస్తున్న వేలాది మంది భవన నిర్మాణ కార్మికులకు పెరిగిన ముడి సరుకుల ధరల వల్ల పనులు దొరకక పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడింది. దరఖాస్తు చేసుకున్న కార్మికులకు వెంటనే కొత్త కార్డులు ఇవ్వాలి, క్లెయిమ్‌ల డబ్బులు మంజూరు చేయాలి. ఆన్‌లైన్ పొరపాటు వల్ల చాలా తప్పులు దొర్లుతున్నాయని ఆధార్ అప్‌డేట్ల కోసం రెన్యువల్స్ కోసం రోజుల తరబడి కార్మికులు లేబర్ కార్యాలయాల చుట్టు తిరిగిన పనులు కావడం లేదు. కావున భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో జరగబోయే పోరాటాల గురించీ ఈ మహాసభలలో చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలు రూపొందించడం జరుగుతుంది. ఈ నెల 21, 22 తేదీలలో మహాసభ జరుగుతుందనీ 21వ తేదీ ఉదయం 10 ర్యాలీ బహిరంగ సభ జరుగుతుందని కావున భవన, ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని ర్యాలీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు దోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి నూనే వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు కేవీస్ రెడ్డి పానం వెంకట్ రాములు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటు సకినాల అంజయ్య, జిల్లా సహాయ కార్యదర్శి బెల్లం శివయ్య, పట్టణ అధ్యక్షులు గుండె రవి, రెవల్లి యాదయ్య, నాయకులు గుల్లి నరేందర్,వెంకన్న నర్సయ్య, అక్కలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన సిద్ధార్థ

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ ః పట్టణానికి చెందిన వంకాయల పుష్పలత కుమార్తె వివాహం పట్టణంలోని ఏఆర్సీ గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు అంగరంగ వైభవంగా కుటుంబ సభ్యుల, బంధుమిత్రుల నడుమ జరిగింది. వివాహ వేడుకకు బిఆర్ఎస్ యువ నాయకులు నలమోదు సిద్ధార్థ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎం,డి యూసూఫ్, కుందూరు వీర కోటిరెడ్డి, ఆంగోతు హాతిరాంనాయక్, సోము సైదిరెడ్డి, సైదయ్య పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న డ్రైనేజీ నిర్మాణాలతో కృష్ణానగర్ కాలనీవాసులు

## - పట్టించుకోని ప్రజాప్రతినిధులు

## - ఈగలు, దోమలకు నిలయాలుగా మారిన మురుగునీరు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః పట్టణంలోని కృష్ణానగర్ కాలనీలో 2022 ఉప ఎన్నికల అనంతరం టిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అండర్ డ్రైనేజీ నిర్మాణ పనులలో భాగంగా కృష్ణానగర్ కాలనీలో కనీస సౌకర్యార్థం లేకుండా నామమాత్రంగా నిర్మించి కాలనీవాసులకు ఇబ్బందులకు గురిచేశారు. డ్రై నేజీ నిర్మాణంలో సరైన కలయిక లేకపోవడం ద్వారా మురుగునీరు నిల్వ ఉండటం చేత రహదారి కూడా దిగ్బంధన అయ్యే పరిస్థితి నెలకొంది. కాలనీ వాసుల ఇండ్ల ముందు మురుగునీరు నిల్వ ఉండటం చేత దోమలు, ఈగలు క్రిమికీటకాలకు నిలయాలుగా ఏర్పడ్డాయి. కాలనీవాసులు ఇంట్లో నుండి బయటకు వెళ్లాలంటే మురుగునీరు ద్వారా పిల్లలకు, పెద్దలకు విషజ్వరాలు సోకే విధంగా ఉన్నాయని కాలనీవాసులు తెలిపారు. రెండు నెలల క్రితం కాలనీ వాసులు సమస్యపై ప్రస్తుత మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డికి వినతిపత్రం అందచేశారు. దానిపై ఎటువంటి స్పందన లేకపోవడం పట్ల కాలనీవాసులే నిర్ణయం తీసుకుని దారికి సజావుగా జరగడానికి మట్టిపోయించారు. ఇట్టి సమస్యపై వెంటనే పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరుతున్నారు.

***అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలి***

***- టంగుటూరి బ్రహ్మయ్య (కాలనీవాసి)***



గత నాలుగు సంవత్సరాల నుండి కృష్ణానగర్‌లో నివాసం ఉంటున్నారు. ఉపఎన్నికల తరువాత డ్రైనేజీ నిర్మాణం చేపట్టారని, అట్టి డ్రైనేజీని అసంపూర్తిగా మురుగునీరు నిలిచే విధంగా ఉండటం చేత కాలనీలో పిల్లలు, పెద్దలకు విషజ్వరాలు సోకే అవకాశం ఉందన్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కారం చూపాలని ఆయన అధికారులను కోరారు.

# ఏప్రిల్ 18న ఉద్యమకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్య మకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఉద్యమ కారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీని వాస్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలియజేశారు. ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకా రుల హక్కులకై గత 7సంవత్సరాలుగా ఎన్నో సార్లు ప్రభుత్వానికి తెలిపే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. కావున జూన్ 2 వరకు ఉద్యమకారు లను గుర్తించి మేనిఫెస్టోలో ఇచ్చిన విధంగా ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు, 250 గజాల ఇంటి స్థలాన్ని, 25 వేల రూపాయల పింఛన్, ఇవ్వాలని ఏప్రిల్ 21 ఉద్యమకారుల ప్లీనరీ నిర్వహిస్తున్నారు. కావున ఉద్యమకారులు తమ వద్ద ఉన్న ఉద్యమ చరిత్రకు సంబంధించిన ప్రతులను జిరాక్స్ తీసుకొని 18.4.2025 రోజున రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పేర్లు నమోదు చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన పలువురు నాయకులు

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండలం పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పల్లెర్ల శీను అనారోగ్యంతో మృతి చెందాడు. నిరుపేద కుటుంబానికి చెందిన శీను మరణించడం చాలా బాధాకరమని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల మాధవరెడ్డి ఏర్పాటు చేసిన 10000 రూపాయలు పైళ్ల శేఖర్ రెడ్డి 5000 రూపాయలు, గోలిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచి రాములు 5000 రూపాయలు, బుగ్గ మనోజ్ కుమార్ 5000 రూపాయలు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ సుడిగాలి పర్యటన

## ఆసుపత్రిలో జీరో పర్సెంట్ కాన్పుల శాతంపై కలెక్టర్ సీరియస్

### సూపరింటెండెంట్ ఏడుగురు స్టాఫ్ నర్స్ గైర్హాజర్ పై ఆగ్రహం

### సిబ్బంది డిప్యూటేషన్ క్యాన్సల్

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : మర్రిగూడ మండలంలో బుధవారం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆకస్మికంగా సందర్శించి అధికారులను హడలెత్తించారు. 30 పడకల ఆసుపత్రిలో కలెక్టర్ చేసిన తనిఖీ సమయంలో సూపరిండెంట్ శంకర్ నాయక్ ఏడుగురు సిబ్బంది అనాధికారికంగా గైర్హాజర్ కావడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో కాన్పులు జీరో శాతం ఉండడం సిబ్బంది పనితీరు పట్ల సీరియస్ అయ్యారు. డిప్యూటీషన్లో ఉన్న వైద్య సిబ్బందిని క్యాన్సిల్ చేయాలని అధికారులను ఆదేశించారు. డయాలసిస్ గదిని పరిశీలించారు. హాజరు పట్టికను పరిశీలించి అనాధికారికంగా సెలవు పెట్టిన వారికి మెమోలను జారీ చేయాలని సూచించారు. ఆసుపత్రిలో విశాలమైన గదులు సిబ్బంది ఉండటం ఆశించిన రీతిలో కాన్పుల శాతం పెంచకపోవడంపై సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి హామీ పనులపై వేసవిలో త్రాగునీటి సమస్యపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మండలంలో ఉన్న గ్రామాలు, తండాలకు మిషన్ భగీరథ ద్వారా సరఫరా


డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

చేస్తున్న తాగునీటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట చండూరు ఆర్డీవో శ్రీదేవి, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మునయ్య, ఎస్ఐ కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

# నేడు గుట్టలో బీఆర్ఎస్ మండల స్థాయి సన్నాహక సమావేశం

### మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, పట్టణ సెక్రెటరీ జనరల్ పాపట్ల నరహరి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఈ నెల 27న వరంగల్లోని ఎల్కతుర్తిలో జరిగే బీఅర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభను విజయవంతం చేసేందుకు జరిగే సన్నాహక సమావేశం నేడు యాదగిరిగుట్ట పట్టణంలోని మున్నూరు కాపు సత్రంలో నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధులుగా మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, ఎన్డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్రెడ్డి, బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ ఇంచార్జి క్యామ మల్లేశ్ పాల్గొని పలు సలహాలు, సూచనలు చేస్తారని తెలిపారు. ఉదయం 10 గంటలకు ప్రారంభ మయ్యే సమావేశానికి మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన మాజీ జడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు సభ్యులు, బీఆర్ ఎస్ పార్టీ మండలశాఖ నాయకులు, గ్రామశాఖ నాయకులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, విద్యార్థి, యువజన, సోషల్ మీడియా ప్రతినిధులు, పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్లు, పట్టణ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి, మండల సెక్రటరి జనరల్ కసావు శ్రీనివాస్, జిల్లా నాయకులు మిట్ట వెంకటయ్య, గుండ్లపల్లి వెంకటేష్ గౌడ్, శిఖ శ్రీనివాస్, బీసీ విభాగం మండలాధ్యక్షుడు కవిడే మహేందర్, బీఅర్ఎస్ పట్టణ నాయకులు అరే శ్రీదర్ గౌడ్, నర్సింగ పురుషోత్తం, శారాజీ రాజేశాయాదవ్, తుమ్మల సుధాకర్ పాల్గొన్నారు.

# బడిబాట



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్‌పహాడ్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పెన్‌పహాడ్ గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించినారు. వచ్చే విద్యా సంవత్సరానికి అధిక సంఖ్యలో విద్యార్థులను చేర్చుకొనుటకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షతన పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఏడు టీములుగా విభజించి ప్రతి టీం వారికి కేటాయించిన గ్రామము, ఆవాస ప్రాంతాన్ని సందర్శించి, ఇంటింటికి తిరిగి, ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల యొక్క వివరాలను సేకరించి ప్రభుత్వ బడి అనగా జడ్పీహెచ్ఎస్ పెనుబాడు నందు చేర్పించుటకు తల్లిదండ్రులను కలిసి వారితో మాట్లాడి ఈ పాఠశాలలో చేర్పించుటకు కృషి చేయవలసిందిగా ప్రధానోపాధ్యాయులు కోరినారు. ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్ పుస్తకాలు, ఉచిత యూనిఫామ్ రెండు జతల దుస్తులు, మూడు కిలోమీటర్ల పైన దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులకు రవాణా భత్యం. నాణ్యమైన విద్య ఇంగ్లీషులో బోధన. పాఠ్య, సహ పాఠ్య కార్యక్రమాలు. విద్యార్థులకు చక్కటి విశాలమైన ఆటస్థలం పిల్లలకు శారీరక వ్యాయామం మానసిక వికాసం కలిగించడానికి మంచి వ్యాయామ ఉపాధ్యాయుడు. విద్యాబోధనలో 10 నుంచి 15 సంవత్సరాల అనుభవం కలిగిన ఉపాధ్యాయుల చేత నాణ్యమైన విద్యాబోధన. డిజిటల్ విద్యాబోధన. అమెరికాలో చదువుతున్న విద్యార్థుల చేత ప్రతి ఆదివారం ముఖాముఖి కార్యక్రమం. సైన్సు ప్రయోగాల పట్ల ఆసక్తిని కలిగించే ల్యాబ్ పరికరాలు, అనుభవిజ్ఞులైన ఉపాధ్యాయులు. సాంస్కృతిక కార్యక్రమాలు. మండల జిల్లాస్థాయి ప్రతిభ పాటవ పోటీలు. మొదలగు అంశాలు మా పాఠశాలలో నిర్వహించడం జరుగుతుంది. కావున మేధావులు, విద్యావేత్తలు, ఆవాస ప్రాంతంలోని తల్లిదండ్రులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెన్‌పహాడ్ నందు మీ పిల్లలను చేర్పించి వాళ్ళ బంగారు భవిష్యత్తుకు చక్కటి బాట కల్పించగలరని ప్రధానోపాధ్యాయులు కోరినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి నకరికంటి రవి పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# చిట్యాల కమిషనర్‌గా దండు శ్రీను

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ కమిషనర్‌గా దండు శ్రీను బుధవారం బాధ్యతలు స్వీకరించారు నందికొండ నుండి బదిలీపై చిట్యాల కమిషనర్‌గా వచ్చారు. గతంలో పని చేసిన పి.వీరేందర్ బదిలీ పై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి ప్రజలు నాయకులు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రబీ ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలి

### అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్

నల్గొండ జిల్లా బ్యూరో



రబీ ధాన్యం కొనుగోలులో ఇబ్బందులు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ కోరారు. రబీ ధాన్యం కొనుగోలు విషయమై బుధవారం తన ఛాంబర్లో నిర్వహించిన కొర్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, అకాల వర్షాలు, గాలులు అన్నిటిని దృష్టిలో ఉంచుకొని జాప్యం చేయకుండా ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేయాలని, ఈ విషయంలో మిల్లర్లు, ధాన్యం కొనుగోలు నిర్వాహకులు అందరూ సహకరించాలని తెలిపారు. రైతులు ఇబ్బందులు పడకుండా ఉండేలా పౌరసరఫరాల ఎన్‌ఫోర్సుమెంట్ విభాగం అందరూ కలిసి సమన్వయంతో పనిచేయాలని అన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి హరీష్, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్, మార్కెటింగ్ శాఖ ఏడి ఛాయాదేవి, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలి

### మండల రైతు సంఘం డిమాండ్

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెలువర్తి ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం మండల కార్యదర్శి కందడి సత్తిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రైతు సంఘం ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం ప్రారంభం కావాల్సిన కేంద్రానికి బార్దాన్ కాంటాలు సంబంధిత పరికరాలు సంబంధిత అధికారులు చేరవేయలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ఐకెపి కేంద్రంలో గత కొన్ని రోజుల నుండి రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని విక్రయించడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ ఐకెపి అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా ఐకెపి కేంద్రం ప్రారంభం కాలేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కలుకూరి ముత్యాలు కంచర్ల మధుసూదన్ రెడ్డి, పల్సం లక్ష్మయ్య, బొడిగె నరసింహ, వేముల మణికాంత్, బాలకృష్ణ, గంగాధర్, చంద్రయ్య, భాగ్యమ్మ, స్వరూప, మంగమ్మ, నరసమ్మ, మలమ్మ ఉన్నారు.



సూర్య
17-04-2025 గురువారం

# వడ్లను పూర్తిగా ఆరబెట్టుకుని తీసుకురావాలి

## తాసిల్దార్ శ్రీనివాసులు

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : వరి పంటను పూర్తిగా ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని మండల రైతులకు తాసిల్దార్ శ్రీనివాసులు సూచించారు. బుధవారం వారు మండలంలోని యరగండ్లపల్లిలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ ఉన్న వడ్లను మ్యాచర్ చేసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ కొనుగోరు కేంద్రాలలో దళారుల బెడద లేకుండా చూడాలని అక్కడ ఉన్న సిబ్బందిని ఆదేశించారు. ఏమైనా సమస్యలు వస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రంలో ఉన్న సిబ్బందికి సహకరించి వరి పంటను విక్రయించి ప్రభుత్వం కల్పించే మద్దతు ధర పొందాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# తోటకూర చంద్రమ్మ భూమిపై విచారణ చేసి న్యాయం చేయాలి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : 30 పడకల ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసిన సమయంలో తానేదార్‌పెల్లికి చెందిన తోటకూరి చంద్రమ్మ తనకు న్యాయం చేయాలని వినతి పత్రం అందజేశారు. తన పూర్వీకుల నుంచి వచ్చిన ఆస్తిని అనధికారికంగా తాసిల్దార్ వేరొకరికి పట్టా చేశారని ఆరోపించారు. ఈ నెల 25న గ్రామానికి వెళ్లి పూర్తిస్థాయిలో తోటకూరి చంద్రమ్మ ఫిర్యాదు పై విచారించి తనకు నివేదిక ఇవ్వాలని అక్కడే ఉన్నా తాసిల్దార్ శ్రీనివాసులు కలెక్టర్ ఆదేశించారు.

# వరంగల్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## - బోట్ల యాదయ్య

భువనగిరి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బొట్ల యాదయ్య విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ఆదేశాల మేరకు చలో వరంగల్ ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను విజయవంతం చేయాలంటు పిలుపునిచ్చినారు. మోటకొండూరు మండల కేంద్రంలో 19/4/2025 శనివారం 10 గంటలకు మహాలక్ష్మి గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పన్నాల అంజి రెడ్డి, మోటకొండూర్ టౌన్ యూత్ అధ్యక్షులు బొట్ల మహేష్, ఆలేరు నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి జీవలికపల్లి వెంకటేష్, నియోజకవర్గ యువజన ఉపాధ్యక్షులు నల్ల జాంగిర్, టిఆర్ఎస్ మండల నాయకులు బోలగాని లక్ష్మీనారాయణ, పోతుకంటి బిక్షపతి రేగు చంద్రం, బొట్ల ప్రశాంత్, వంగపల్లి నరేష్, కొల్లూరి రాజు, అయిలయ్య, భాను, కొల్లూరు రాజు పాల్గొన్నారు.

# పార్లమెంట్‌లో 100% హాజరుతో మొదటి స్థానంలో నిలిచిన ఎంపీ

భువనగిరి, మేజర్‌న్యూస్ : మొట్టమొదటిసారిగా పార్లమెంటుకు ఎంపికైన నాటి నుండి పార్లమెంట్లో తనదైన మార్కును చూపిస్తూ ప్రజా సమస్యలపై గలమెత్తి అధికార పక్షానికి ముచ్చటలు పట్టించారు భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. పార్లమెంట్‌కు ఎన్నికైన నాటి నుంచి నేటి వరకు పార్లమెంట్ అన్ని సమావేశాలకు హాజరవుతూ 100% హాజరుతో మొదటి స్థానంలో నిలిచిన యువ నాయకుడు భువనగిరి పార్లమెంటు సభ్యులు శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. 95%తో రెండవ స్థానంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారు. భువనగిరి ఎంపీ చామల పార్లమెంట్లో 79 ప్రశ్నలు సంధించి రెండవ స్థానంలో ఉండగా మొదటి స్థానంలో 80 ప్రశ్నలతో ఈటల రాజేందర్ ఉన్నారు. ఇక చర్చల విషయానికి వస్తే 17 చర్చలతో రెండవ స్థానంలో ఉండగా అసదుద్దీన్ ఒవైసీ 21చర్చలతో మొదటి స్థానంను దక్కించుకున్నారు. తెలంగాణకు రావలసిన నిధుల గురించి అధికార పార్టీని నిలదీస్తూ 79 ప్రశ్నలు సంధించారు. భువనగిరి, ఆలేరు, జనగాం నుంచి సికింద్రాబాద్ వరకు అప్ అండ్ డౌన్ చేస్తున్న కార్మికులు, ఉద్యోగులు, ప్రయాణికుల కోసం కొన్ని స్టేషన్‌లో ట్రైన్లు ఆగడం లేదు అని వాటిని ఆపాలని, అలాగే రైల్వే అండర్ పాస్‌లు హైదరాబాద్ నుండి రాయిగిరీ (యాదగిరిగుట్ట) వరకు ఎంఎంటిఎస్, పోచంపల్లిలోని చేనేత కార్మికుల ఇక్కత్ సమస్యల పై పార్లమెంట్లో ప్రశ్నించారు. ఇలా తనదైన మార్కుతో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంను దేశంలోనే ఒక రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. తనను ఎన్నుకున్న ప్రజల కొరకు ప్రజల సమస్యలపై నిత్యం పార్లమెంట్లో పోరాటం చేస్తానని అన్నారు.

# పల్లె పరమేష్‌కు చేయూతనిచ్చిన స్నేహితులు

భువనగిరి, మేజర్‌న్యూస్ : మోటకొండూరు మండల కేంద్రంలోని వర్టూరు గ్రామంలో మిత్రునికి ఆర్థికంగా సహాయపడినటువంటి తోటి విద్యార్థులు. 2002 2003 ఆర్థిక సంవత్సరంలో చదువుకున్నటువంటి తోటి మిత్రుడు పల్లె పరమేష్ సతీమణి పావని అనారోగ్యంతో మరణించగా వారికి, తోటి బాల్య మిత్రులు మిత్రుడి కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి 30,000 రూపాయలు ఆర్థిక సహాయం అదచేశారు. ఆర్థిక సహాయం అందజేసిన విద్యార్థులు. అందించిన వారు బొట్ల శ్రీనివాస్, బొలగాని శ్రీధర్, మల్లిపెద్ది సంజీవరెడ్డి వంగపల్లి దయాకర్, సూరపంగా శ్రీకాంత్, గాజుల భాను, భువనగిరి నర్సింగరావు, బొట్ల తిరుమలేష్, పల్లె మధు, మొగిలి పాక మధు ఉన్నారు.

# పురపాలక సంఘం వారికి సిపిఐ ఆధ్వర్యంలో అభినందనలు

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని కిసాన్ నగర్ రైల్వే అండర్ పాస్ దగ్గర ప్రమాదాలు నివారించాలని, ఇందుకోసం స్పీడ్ బ్రేకర్లు వేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో పురపాలక సంఘం కమిషనర్ రామలింగం గారికి గత నెల మార్చి 22వ తేదీన మెమోరాండంతో పాటు ఆందోళన నిర్వహించాం అని, ఈ ఆందోళన ఫలితంగా కిసాన్ నగర్ రైల్వే అండర్ పాస్ దగ్గర స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేశారు. స్పీడ్ బ్రేకర్లు వేయడంతో ప్రమాదాలు జరగటం లేదు అని,ప్రమాదాల నివారణ కోసం స్పీడ్ బ్రేకర్లు వేయించిన పురపాలక సంఘం వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు దాసరి లక్ష్మయ్య, బద్దం వెంకట్ రెడ్డి, వర్రె సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ

మోత్కూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని సదర్శాపూర్ గ్రామంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఆదేశానుసారం.జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ మండల కోఆర్డినేటర్ సుంకిశాల అనిల్ ఆధ్వర్యంలో బుధవారం రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని, వ్యవస్థలని, భారత రాజ్యాంగాన్ని కాలరాస్తూ ప్రజలకు కావలసిన సమాన హక్కులను, స్వేచ్ఛలను అవమానపరుస్తూ పరిపాలన చేస్తుందని ఆరోపించారు. భారత రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క పౌరుడు పైన ఉందని, భారత రాజ్యాంగాన్ని కాపాడాలనే దృఢ సంకల్పం తో కాంగ్రెస్ పార్టీ మహాత్మ గాంధీ అనుసరించిన శాంతి, అహింస సిద్ధాంతాలను అస్త్రాలుగా చేసుకొని, రాజ్యాంగంలోని ఆర్టికల్స్‌ను వివరిస్తూ గ్రామంలోని ప్రజలను చైతన్య పరుస్తూ ముందుకు సాగే కార్యక్రమం జై బాపు, జై భీమ్, జై సంవిధన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సదర్శపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు పల్లెర్ల భాస్కర్,సోషల్ మీడియ ఇంచార్జులు బందెల రవి, పాలోజు శేఖరాచారి, తీగల చంద్రయ్య, పర్రెపాటి పరమేష్, గొట్టే మధు, తీగల యాదయ్య, పర్రెపాటి చిన్న బిక్షం,రాజుల బుచ్చినర్సు,పర్రెపాటి యాదయ్య, తీగల రామచంద్రు, తీగల సోమయ్య, తీగల ఎల్లయ్య, దొండ బిక్షమయ్య, అల్లే యాదయ్య, ఆకుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్దుల, వికలాగుల పెన్షన్ పెంపును వెంటనే అమలు చేయాలి

మోత్కూరు, మేజర్‌న్యూస్ : వృద్ధులకు ఇస్తున్న రూ 2000లను 4000లకు, వికలాంగులకు ఇస్తున్న రూ.4000 లను 6000లకు పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడచిన పెంపు అమలు చేయలేదని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకట నర్సు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొత్త పెన్షన్‌ల ఊసే ఎత్తడం లేదని, గ్రామీణ ప్రాంతాలలో వృద్ధులకు, ఏ అదారం లేని పేదలకు ఆసరా పెన్షన్ పెద్ద దిక్కుగా ఉందని, ఎదిగిన పిల్లలు దూరప్రాంతాలలో నివసించటం వల్ల నిరుపేద కుటుంబాలలోని పెద్దలకు ఆసరా పెన్షన్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చేముందు ఆసరా పెన్షన్ పొందే వయస్సును 60 నుండి 57 కు తగ్గించి ఇస్తామని చెప్పినా మాట నిలబెట్టుకోలేక పోయిందని అన్నారు. అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వృద్దులు, వికలాం గులు, గీత, నేత వితంతువుల పెన్షన్‌ను పెంచాలని, గత పది సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న కొత్త పెన్షన్‌లను కూడ వెంటనే మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, సైదులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

మోత్కూరు, మేజర్‌న్యూస్ : గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలని సిడిపిఓ జ్యోత్స్న కోరారు. బుధవారం మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. పోషణ పక్షంలో భాగంగా సిడిపిఓ వెయ్యి రోజుల ప్రాముఖ్యత గురించి తెలియజేశారు. తల్లులు పిల్లల పెరుగుదల గురించి తెలుసుకోవాలని సూచించారు. అనంతరం అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సిహెచ్ జ్యోతమ్మ, ఎ రేణుక, కె.అలివేలు మంగ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం సరితకు తెలుగు విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డి సీటు రావడం పట్ల పలువురు హర్షం

చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటకు చెందిన మహేశ్వరం సరితకు తెలుగు విశ్వవిద్యాలయంలో పిహెచ్‌డీ సీటు రావడం పట్ల చండూరు సాహితీ మేఖల సభ్యులు అభినందనలు తెలియజేసారు. అనంతరం తెలుగు విశ్వవిద్యాలయం మంగళవారం రాత్రి ఎంపికైన పిహెచ్డి విద్యార్థుల వివరాలతో కూడిన ప్రకటన విడుదల చేసింది. కవిరత్న సాహిత్య శిల్ప సమీక్ష అనే అంశంపై చండూరు సాహితీ మేఖల వ్యవస్థాపకులైన కవిరత్న అంబటిపూడి వెంకటరత్నం కొనసాగుతూ జీవితము రచనల పై పరిశోధన చేయనున్నారు. పరిశోధకురాలు మహేశ్వరం సరిత హైదరాబాద్‌లోని తెలుగు అకాడమీ ఉద్యోగిని గతంలో డాక్టరేటు పొందిన ఇడికుడ సచ్చిదానందం కుటుంబంలో ఇదివరకే ఆయన సోదరి, సోదరులు నలుగురు డాక్టరేట్లు పొందగా ఇప్పుడు ఆయన భార్య సరితకు పీహెచ్డీ సీటు లభించడం విశేషం. చండూరు సాహితీ మేఖల అధ్యక్షులు అంబటిపూడి సుబ్రహ్మణ్య శాస్త్రి, ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన బిక్షమయ్య, సభ్యులు మద్దోజు సుధీర్ బాబు డా.నిర్మలానంద, డా.చిదానంద, ఎస్.కె మజీద్, డాక్టర్ ఇడికోజు శ్రీనివాసచారి, సభ్యులు పలువురు అభినందనలు తెలియజేశారు.

# మాచారం దేవాలయంలో చోరీ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని మాచారం రాములవారి దేవాలయంలో చోరీ జరిగిన సంఘటన వెలుగులోకి వచ్చింది ఎస్ఐ కస్తాల గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం మాచారం గ్రామ శివారులోని శ్రీ రామాలయం గుడిలో ఎప్పటిలాగే రాత్రి 7:30 గంటల సమయంలో అక్కెనపల్లి వెంకన్న గుడికి తలుపులు వేసి ఇంటికి వెళ్ళగా మరుసటి రోజు బుధవారం ఉదయం సుమారు 6 గంటలకు వెంకన్న గుడి తలుపులు తీసి చూడగా ఎవరు గుర్తు తెలియని దొంగలు గుడి తలుపు లకు ఉన్న బేడం పగులగొట్టి గుడిలోకి ప్రవేశించి అమ్మవారి మెడలో ఉన్న ఎనిమిది గ్రాముల పుస్తే 35 గ్రాముల సిల్వర్ వస్తువు అయిన శతగోపంలను దొంగలించుకపోయినారని అట్టి గుడి చైర్మన్ అయినా బులక రామచంద్రయ్య అలియాస్ బొబ్బయ ఫిర్యాదు చేయడంతో దరఖాస్తు ఇవ్వగా ఎస్ఐ గోపికృష్ణ కేసు నమోదు చేసి పరిశోధన చేయనైనది చైర్మన్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ కస్తాల గోపికృష్ణ తెలిపినారు.

# సంఘబంధం అధ్యక్షురాలుగా కట్టోజు జయమ్మ

పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నారాయణగూడెం ఉమ్మడి గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న నాగుల పహాడ్ మర్రిగూడెం గ్రామాలలో ఉన్న సంఘాల సభ్యులు నారాయణ గూడెం సంఘాల మొదటి లీడర్ల నుండి ఏకగ్రీవంగా సంఘ బంధాల నూతన కమిటీని బుధవారం ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షురాలుగా కట్టోజు జయమ్మ ఉపాధ్యక్షురాలుగా నారాయణ పుల్లమ్మ, కార్యదర్శిగా సంకరమద్ది సుకన్య, కోశాధికారిగా మామిడి మంజుల, సంయుక్త కార్యదర్శిగా దాసరి అశ్విని, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ సిసి శైలజ, ఇన్చార్జి సిసి ఆశ, వివోఏ కుర్రి ప్రమీల, సంగాల మొదటి అధ్యక్షురాల్లు సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని మదనాపురం గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి వారి బ్రహ్మోత్సవాలలో పాల్గొని, శ్రీ శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి వారిని దర్శించుకొని, వేద పండితుల మంత్రోచ్ఛారణ నడుమ ప్రత్యేక పూజలు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ లక్ష్మీ నర్సింహా స్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండి, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ దేరంగుల మహేష్, వేద బ్రాహ్మణులు, ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి నరసింహ జే.శ్రీనివాస్, శివ, మాల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అలివేలు సంజీవరెడ్డి, మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, కార్యకర్తలు, ఆలయ కమిటీ సభ్యులు, మదనపురం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా చింతపల్లి మాజీ జెడ్పిటిసి మాస మంజుల భాస్కర్‌కి పెళ్లి రోజు సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# భక్తి గీతల గాయకుడు నూకపంగు గోపాలకృష్ణకు నంది అవార్డు



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడకు చెందిన భక్తి గీతాలు గాయకుడు నూక పొంగు గోపాలకృష్ణకు ఉజ్వల సంస్థ వారు ప్రకటించిన నంది అవార్డును బుధవారం హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయ ఇంటర్నేషనల్ హోటల్ ఆబిట్స్ హైదరాబాద్ లో అవార్డుల ప్రధానోత్సవం జరిగింది అని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రముఖ సాంఖ్యక శాస్త్రాన్ని పెగ్నలు దైవజ్ఞ శర్మ చేతుల మీదుగా నంది అవార్డు అందుకున్నట్టు తెలిపారు. పేద కుటుంబంలో పుట్టిన గోపాలకృష్ణ కళను నమ్ముకుని స్వశక్తితో వందలాది భక్తి, సామాజిక, గీతాలు పాడుతూ గాయకుడిగా తిరిగి నంది అవార్డు అందుకోవడం పట్ల పలువురు నియోజకవర్గ ప్రముఖులు అభినందించారు.

# ఘనంగా కార్డియాలజిస్ట్ పుట్టినరోజు వేడుకలు

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్న ప్రముఖ కార్డియాలజిస్ట్ ఐకాన్ ఆఫ్ హెల్త్ కేర్ అవార్డు గ్రహీత రాపోలు కరుణాకర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌కుమార్ పట్టణంలోని ప్రాథమిక హాస్పటల్ నందు రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవీన్‌కుమార్ మాట్లాడుతూ వైద్యం అంటే ఒక వృత్తిగా కాకుండా



మనుషుల్ని బతికించే మహాశక్తిగా ప్రజలకు ఎన్నో సేవలందిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి పున్న నాగిని, షిరిడిసాయి సేవా ఆశ్రమం చైర్మన్ దేవరశెట్టి వెంకన్న, లయన్స్‌క్లబ్ అధ్యక్షులు జీలకర్ర రామస్వామి, సామాజిక కార్యకర్త తక్కెళ్ల నాగార్జున, బచ్చలకూరి శ్రీనివాస్, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొప్పు రామకృష్ణ, ధీరావత్ శివనాయక్ పాల్గొన్నారు.

# వివాహా మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ ః స్థానిక మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నర్సింహారెడ్డి కుమారుడి వివాహం మోత్కురలో నిర్వహించగా వివాహ వేడుకల్లో పట్టణానికి చెందిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనరెడ్డి, మాజీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మొగుదాల రమేష్‌గౌడ్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, అంతటి బాలరాజు, పబ్బు శ్రీకాంత్ పాల్గొన్నారు.

# వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఆర్ట్ కళాకారులకు సన్మానం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ఆర్ట్ కళాకారుల దినోత్సవం సందర్భంగా బుధవారం వాసవిక్లబ్ జిల్లా చైర్మన్ కొత్త లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఆర్ట్ కళాకారులైన నరసింహారావు, చందు, సురేశ్, భరత్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ ఆర్ట్ కళాకారులలో ఉన్న నైపుణ్యాన్ని గుర్తించి సన్మానించడం ఆనందంగా ఉందన్నారు. కళా నైపుణ్యం సామాజిక మార్పుకు అవసరమన్నారు. సన్మానం పొందిన ఆర్ట్ కళాకారులు మాట్లాడుతూ ఆర్ట్ కళాకారులను వాసవిక్లబ్ గుర్తించి సన్మానించడం గర్వంగా ఉందన్నారు. ఈ సన్మానంతో తమ బాధ్యత మరింత పెరిగిందన్నారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ మాజీ అధ్యక్షులు వుటుకూరి నటరాజు,పుప్పల పుల్లయ్య, చెరకు రాము, లక్ష్మణ్, ప్రసాద్, వెంకటనరసయ్య, శ్రీను పాల్గొన్నారు.

# సన్న బియ్యంతో సహా పంక్తి భోజనం

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః మండలంలోని కీతవారిగూడెం గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ చాంద్‌మియా బుధవారం దళిత వాడలో సన్నబియ్యంతో సహపంక్తి భోజనం కార్యక్రమాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నకరకంటి రోషమ్మ ఇంట్లో వారితో సహపంక్తి భోజనాన్ని చేశారు. కార్యక్రమంలో మాజీ జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్‌లు మూల గుండ్ల సీతారాంరెడ్డి, గుండు రామాంజీ, మాజీ ఎంపిటిసిలు బాల్తూరి సందీప్, పాకాల పరమేష్, బారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, కడప దేవదానం, కత్తి సైదులు, కృష్ణా రెడ్డి, పాలెల్లి ముత్తయ్య,షేక్ మీరా, బక్కయ్య పాల్గొన్నారు.

# లిఫ్ట్ ఇరిగేషన్‌లో పాత సిబ్బందినే కొనసాగించాలి

గరిడేపల్లి, మేజర్‌న్యూస్ ః నాగార్జునసాగర్ ఎడమ కాల్వపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్‌లో గత 30 నుండి 40 సంవత్సరాల కిత్రం నుండి పనిచేస్తున్న సిబ్బందిని కొనసాగించాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని వెలిదండ గ్రామంలో జరిగిన రైతు సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ అనేక సంవత్స రాల నుండి కష్టపడి పనిచేసిన సిబ్బందిని పక్కకు పడవేసి ఏజెన్సీ పేరుతో కొత్త సిబ్బందిని నియ మించడం అన్యాయమని ఆయన విమర్శించారు. గత సంవత్సరాలుగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తూ లిఫ్ట్ ఇరిగేషన్‌లలో అనేక అనుభవాలు చూసిన పాత సిబ్బంది రైతులకు అండగా ఉంటూ కష్టపడి లిఫ్ట్ ఇరిగేషన్ నిర్వహణలో బాధ్యత వహించిన వారిని కాదని కొత్త వారిని నియమించడం ప్రభుత్వానికి తగదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునఃపరిశీలన చేసి కొత్తగా ఎంపిక చేసిన ఏజెన్సీని రద్దుచేసి పాత వారిని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో లిఫ్ట్ ఇరిగేషన్ చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వరరావు, రైతు సంఘం మండల కార్యదర్శి యానాల సోమయ్య, రైతు సంఘం నాయకులు అంబటి భిక్షమయ్య, అంబటి వెంకటయ్య, కొక్కిరేణి మాజీ సర్పంచ్ రావులపెంట వెంకన్న, సిపిఎం గ్రామ కార్యదర్శి నందిగామ సైదులు, నారాయణ, వెంకటయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః నియోజకవర్గ పరిధిలోని చింతలపాలెం మండలం దొండపాడు గ్రామంలో సూర్యాపేట జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలు ఈ నెల 15న జరిగాయి. కాగా ఈ మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, జిల్లా అధ్యక్షులు జడ శ్రీనివాస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడిగా మేకల శ్రీనివాసరావు, అధ్యక్షుడిగా మారుడి శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా జెట్టి ప్రసాద్, ఉపాధ్యక్షులుగా షేక్ హుస్సేన్, విద్యా చారి, సహాయ కార్యదర్శిగా యడవెల్లి వెంకటేశ్వర్లు, కోశాధికారిగా సారెడ్డి రాఘవరెడ్డి మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు తెలిపారు.

# గంజాయి సరఫరా చేస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

## నిందితుని వద్ద నుండి 900 గ్రాములు గంజాయి, ఒక సెల్‌ఫోన్ స్వాధీనం

బీబీనగర్,మేజర్,న్యూస్ః గంజాయి సరఫరా చేస్తున్న ఓ వ్యక్తిని బీబీనగర్ పోలీసులు అరెస్ట్ చేసి 900 గ్రాముల గంజాయి,ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఇన్స్పెక్టర్ ప్రభాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జమీలపేట గ్రామంలో ఉండే రాజస్తాన్ రాష్ట్రానికి చెందిన మొయినుద్దీన్ అనే వ్యక్తి రాజస్తాన్‌లోని అనిల్ అనే వ్యక్తి వద్ద నుండి గంజాయిని తక్కువ ధరకు తీసుకుని వచ్చి జమీలపేట గ్రామంలో చిన్నచిన్న ప్యాకెట్‌లుగా తయారు చేసి ఈ గంజాయి ప్యాకెట్లను చుట్టుప్రక్కల ప్రాంతాలలో పని చేసే గంజాయి అలవాటు ఉన్న వ్యక్తులకు అమ్మి ఎక్కువ డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకొని ఏప్రిల్ 13వతేదీన రాజస్తాన్‌కు వెళ్లి అక్కడ అనిల్ వద్ద నుండి 900 గ్రాముల గంజాయిని కొనుగోలు చేసుకుని తిరగి వస్తుండగా 15వతేదీన రాత్రి నెమురగోముల గ్రామ శివారులో పోలీసులు వాహణాల తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీ చేస్తున్న క్రమంలో పోలీసులను చూసి మొయినుద్దీన్ అనే వ్యక్తి పారిపోవాలని చూడగా పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుండి 900 గ్రాముల గంజాయి,ఒక సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసిన్నట్లు సిఐ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సిఐ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ గంజాయి సరఫరా చేసిన,వినియోగించిన చట్టపరమైన నేరమని అలాంటి నేరాలకు పాల్పడితే సామాజిక రక్షణలో భాగంగా పీడి యాక్ట్ కింద కేసు నమోదు చేసి ఎక్కువ రోజులు జైల్లో ఉండేవిధంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి వినియోగించే వారిపై,సరఫర చేసే వారిపై ప్రత్యేకమైన నిఘా బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. గంజాయి నిందుతుని పట్టుబడి చేసిన వారిలో ఎస్సై రమేష్,అమర్‌సింగ్,హెడ్ కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డి,పోలీసు సిబ్బంది రమేష్,నరేష్,శేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# పునరావాసం కోల్పోయిన ప్రజలకు నసర్లపెల్లిలో ప్రజాభిప్రాయ సేకరణ

## దేవరకొండ ఆర్డిఓ

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం నసర్లపల్లి గ్రామ శివారు సర్వే నెం.287 అసైన్డ్ భూమి భూసేకరణ చేసి పెండ్లిపాకల బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో ముంపునకు గురైన గుడితండ గ్రామం పునరావాసం కోల్పోయిన నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ సెంటర్ కోసం కేటాయించుటకు సర్వే నెం.287లోని రైతులతో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ప్రజాభిప్రాయ సేకరణ చేయడం జరిగినది. చింతపల్లి అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు. తాసిల్దార్ రమాకాంత్ శర్మ, ఆర్ఐ. సునీత తదితరులు ఉన్నారు.

సూర్య



# తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్థాయిగా నిలిచారు


## - కెసిఆర్ పదేళ్ల పాలన స్వర్ణ యుగం - నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య





చిట్యాల, మేజర్‌న్యూస్ : కెసిఆర్ పదేళ్ల పాలన స్వర్ణ యుగమని తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ చిరస్థాయిగా నిలిచారని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. బిఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ నెల 27 వరంగల్‌లో జరిగే ఆవిర్భావ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని బుధవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని లక్ష్మీ గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు పోరాటాల ఖిల్లా వరంగల్ జిల్లా నుండి కెసిఆర్ సమర శంఖం పూరించనున్నారని అన్నారు. ఈ వరంగల్ సభకు అన్ని గ్రామాల నుంచి బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని అన్నారు. 2001వ సంవత్సరంలో కెసిఆర్ ఒక్కడే బయటకు వచ్చి తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 14 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రం సాధించారన్నారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్‌కు ప్రజలు అవకాశం ఇచ్చిన తర్వాత సమైక్య పాలనలో పడ్డ ఇబ్బందులను ఒక్కొక్కటి పరిష్కరిస్తూ వచ్చారన్నారు. పేద ప్రజలకు 2000 పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, కెసిఆర్ కిట్స్ లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తరణములో కాంగ్రెస్ పార్టీ తప్పుడు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీలలో ఏది అమలు చేయలేదని అన్నారు. రైతుల ఇబ్బందులు పట్టించుకోకుండా ప్రభుత్వం గాలికి వదిలేసిందని, సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదని అన్నారు. రైతుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని లేకుంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మద్దతు ధర కోసం ఉద్యమం చేపడతామని అన్నారు. గ్రామాలలో సర్పంచులు లేక ప్రజల సమస్యలను పట్టించుకునే వారు లేరని అన్నారు .బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు, పోలీసులు ఎవరైనా ఊరుకునేది లేదని భవిష్యత్తు బిఆర్ఎస్ పార్టీది అని అన్నారు. అనంతరం పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆవుల ఐలయ్య యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, పార్టీ సీనియర్ నాయకులు సుంకరి యాదగిరి గౌడ్, కొలను వెంకటేష్ గౌడ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగు అశోక్, కోనేటి ఎల్లయ్య, ఎండి గౌస్ పోలేపల్లి సత్యనారాయణ, జిట్ట బొందయ్య పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన



భువనగిరి, మేజర్‌న్యూస్ : అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రాతః కాలంలో అర్చక స్వాములు సుప్రభాత సేవను విశేషంగా నిర్వహించడం జరిగింది. సుప్రభాతసేవ అనంతరం శ్రీ మహాలక్ష్మి అమ్మవారు, 33 కోట్ల దేవతలు కొలువు తీరినట్టి గోపృష్ట దర్శనాన్ని చేయించడం జరిగింది. 5:45 నిమిషాలకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి నిత్యారాధన నిమిత్తం అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో సువర్ణ బిందె తీర్ధమును బంగారుబావి నుండి తీసుకువచ్చారు. ఉదయం 6 గంటలకు అలంకార ప్రియుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి అర్చక స్వాములు మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య సుగంధ భరితమైన పుష్పమాలలతో తోమాల సేవను నయన మనోహరంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మని మయ శోభిత స్వర్ణాభరణాలతో పరిమళభరిత పుష్ప మాలలతో శోభాయమానంగా అలంకరించి వేయి నామాల శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి సహస్ర నామార్చన సేవను ఘనంగా నిర్వహించారు. స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవిందములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో, శ్రీ స్వామివారికి అష్టోత్తర శతనామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. భక్తులు శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఆనంద పరవశులైనారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్నఖచిత స్వర్ణాభరణాలతో, పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30కు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయమానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య భక్తి గీతాలాపనలతో శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి మహా మంగళహారతులు సమర్పించారు. భక్తులు నయన మనోహరంగా శ్రీవారిని దర్శించి ఆనంద పరవశులైనారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# గాలి, వాన.. తడిచిన ధాన్యంతో హైరానా



మోతే, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలోని ఐకెపి కేంద్రంలో మంగళవారం రోజు రాత్రి పడిన గాలివానకి ధాన్యం తడిసి ముద్దయింది ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉష్ణోగ్రత అధికంగా ఉన్నప్పటికీ సాయంత్రం 6 తర్వాత ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడం, వాతావరణంలో మార్పులు చూసి రైతులు ధాన్యం కుప్పలపై పట్టాలు కప్పేలోపే వర్షం మొదలవుతుంది కప్పిన పట్టాలు కూడా గాలికి ఎగిరిపోతున్నాయిని రైతులు వాపోతున్నారు. రైతులు ధాన్యాన్ని ఐకెపి కేంద్రంలో పోసి 20 రోజులు అవుతున్న దాన్యం కాంటాలు మాత్రం కదలట్లేదని రైతుల ఇబ్బందులు పడుతున్న అధికారులు పట్టించుకోవటం లేదని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం తడిచిన ధాన్యాన్ని ఎలాంటి కోతలు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం



మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల పరిధిలోని ముకుందా పురం గ్రామం లో ఉన్న ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో చిలుకూరు మండల పరిధిలోని రామాపురం (కట్టకొమ్ముగూడెం) గ్రామానికి చెందిన వేమూరి శ్రీనివాసరావు-రాణి దంపతుల కుమారుడు వేమూరి యశ్వంత్ చౌదరి ప్రధమ వర్ధంతి సందర్భంగా శ్రీనివాసరావు దంపతుల ఆర్థిక సహకారంతో ఆశ్రమంలో ఉన్న అనాధలకు వృద్ధులకు మానసిక వికలాంగులకు అన్నదాన కార్యక్రమం బుధవారం నిర్వహించి పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ అన్నదానం పుణ్యకార్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి పాల్గొన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందజేత

## - బిజెపి జిల్లా నాయకులు చిక్కిలం మెట్ల అశోక్



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న దండు శ్రీనును మున్సిపల్ కార్యాలయంలో బుధవారం బిజెపి జిల్లా నాయకులు చికిలం మెట్ల అశోక్ శాలువా కప్పి సన్మానించారు. అనంతరం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని పదో వార్డులో పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కమిషనర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జయాల రామకృష్ణ కాలనీవాసులు బండగోని వెంకట రాములు, గుండబోయిన మల్లయ్య, మందడి మధుసూదన్ రెడ్డి, ఆమరోజు మధుసూదన్, లక్ష్మీనారాయణ, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.